# కరెంట్ అఫైర్స్

1. పౌర విమానయాన శాఖ బాధ్యతలను కేంద్ర ప్రభుత్వం ఎవరికి అదనంగా అప్పగించింది? (తెలుగుదేశం పార్టీకి చెందిన మంత్రి అశోక్ గజపతి రాజు తన పదవికి రాజీనామా చేయడంతో ఈ పరిణామం చోటు చేసుకుంది.)

ఎ) ఆర్థిక, కార్పొరేట్ వ్యవహారాల శాఖ మంత్రి అరుణ్ జైట్లీ

బి) గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖల మంత్రి నరేంద్ర సింగ్ తోమర్

సి) సమాచార, ప్రసార శాఖల మంత్రి స్మృతి ఇరానీ

డి) వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి సురేష్ ప్రభు

2. జీఎస్టీ మండలి 26వ సమావేశాన్ని 2018, మార్చి 10న ఎక్కడ నిర్వహించారు? (కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి అరుణ్ జైట్లీ నేతృత్వంలో జరిగిన ఈ సమావేశంలో 2018, ఏప్రిల్ 1 నుంచి అంతర్రాష్ట్ర సరఫరాకు ఇ-వే బిల్లు విధానం అమలుకు జీఎస్టీ మండలి నిర్ణయం తీసుకుంది.)

ఎ) దిల్లీ బి) అహ్మదాబాద్ సి) శ్రీనగర్ డి) వారణాసి

3. పన్నెండేళ్లలోపు బాలికలపై అత్యాచారాలకు పాల్పడేవారికి మరణశిక్ష విధించేలా రూపొందించిన బిల్లును 2018, మార్చి 9న ఏ రాష్ట్ర అసెంబ్లీ ఆమోదించింది? (దేశంలో ఇప్పటికే మధ్యప్రదేశ్ ఇలాంటి బిల్లును ఆమోదించగా ఈ రాష్ట్రం రెండో రాష్ట్రంగా నిలిచింది.)

ఎ) గుజరాత్ బి) రాజస్థాన్ సి) మహారాష్ట్ర డి) ఉత్తర్ ప్రదేశ్

4. 2017, డిసెంబరు 31 నాటికి దేశంలోని అన్ని బ్యాంకుల్లో స్థూల నిరర్థక ఆస్తుల మొత్తం ఎంతకు చేరుకున్నట్లు 2018, మార్చి 9న కేంద్రం వెల్లడించింది? (వీటిలో ఎక్కువగా పరిశ్రమలకు ఇచ్చిన రుణాలే ఉన్నాయి. ఆ తర్వాత మొండి బకాయిలు ఎక్కువగా ఉన్న రంగాల్లో సేవల రంగం, వ్యవసాయ, అనుబంధ రంగాలు ఉన్నాయి.)

ఎ) రూ. 6,40,958 కోట్లు బి) రూ. 7,40,958 కోట్లు

సి) రూ. 8,40,958 కోట్లు డి) రూ. 9,40,958 కోట్లు

5. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ఔత్సాహిక మహిళా పారిశ్రామికవేత్తల కేంద్రం (వీహబ్) ను తెలంగాణ పరిశ్రమలు, ఐటీ శాఖల మంత్రి కేటీఆర్ ఏ రోజున ప్రారంభించారు? (హైదరాబాద్‌లోని అంబేడ్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయ ప్రాంగణంలోని టీశాట్ కార్యాలయంలో వీహబ్‌ను వంద సీట్లతో ప్రారంభించారు.)

ఎ) 2018, మార్చి 7 బి) 2018, మార్చి 8 సి) 2018, మార్చి 9 డి) 2018, మార్చి 10

6. కింది అంశాల్లో సరైనవి గుర్తించండి.

1) 2018, మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రాజస్థాన్‌లోని ఝుంఝునూలో జాతీయ పోషకాహార కార్యక్రమాన్ని (ఎన్ఎన్ఎం) ప్రారంభించారు.

2) బాలల్లో పోషకాహార లోపం, సరైన చదువు, ఎదుగుదల లేకపోవడం లాంటి సమస్యలను పరిష్కరించేందుకు 2017 డిసెంబరులో కేంద్రం ఎన్ఎన్ఎంకు ఆమోదం తెలిపింది. దీనికి బడ్జెట్‌లో రూ. 9,046 కోట్లు కేటాయించింది. తొలి దశలో 315 జిల్లాల్లో ఈ పథకం అమలు కానుంది.

3) ప్రస్తుతం 161 జిల్లాల్లో అమలవుతున్న 'బేటీ బచావో – బేటీ పడావో'ను 640 జిల్లాలకు విస్తరించనున్నట్లు ఈ సందర్భంగా ప్రధాని మోదీ వెల్లడించారు.

4) దేశంలో బాలికల సంరక్షణ, బాలికల విద్యకు విశేష కృషి చేసిన 10 మందికి ప్రధాని మోదీ ఈ సందర్భంగా పురస్కారాలు ప్రదానం చేశారు. హైదరాబాద్ జిల్లా కలెక్టర్ యోగితా రాణా పురస్కార గ్రహీతల్లో ఉన్నారు.

ఎ) 1, 2 బి) 1, 2, 3 సి) 1, 2, 4 డి) అన్నీ

**7.** వచ్చే ఆర్థిక సంవత్సరానికి సంబంధించి చైనా తన రక్షణ బడ్జెట్‌ను ఎంత శాతం మేర పెంచింది? (దీంతో చైనా రక్షణ బడ్జెట్ భారీగా 175 బిలియన్ డాలర్లకు సుమారు రూ.11 లక్షల కోట్లకు చేరింది. భారత్‌తో పోలిస్తే ఇది మూడున్నర రెట్లు ఎక్కువ కావడం గమనార్హం. రక్షణ వ్యయం విషయంలో అమెరికా తర్వాత ప్రపంచంలో రెండో స్థానంలో చైనా ఉంది.)

ఎ) 6.1% బి) 7.1% సి) 8.1% డి) 9.1%

**8.** రాష్ట్రంలో తాగునీటి సమస్యలపై ఫిర్యాదుల కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏ నెంబరుతో కాల్ సెంటర్‌ను ప్రారంభించింది?

ఎ) 1800 125 1899 బి) 1800 225 1899

సి) 1800 325 1899 డి) 1800 425 1899

**9.** స్వచ్ఛ భారత్ మిషన్ కింద గత నాలుగేళ్లలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణల్లో వరుసగా ఎన్ని మరుగుదొడ్లు నిర్మించినట్లు ఇటీవల కేంద్ర ప్రభుత్వం రాజ్యసభలో ప్రకటించింది?

ఎ) 23,47,240; 19,30,093 బి) 25,47,240; 20,30,093

సి) 27,47,240; 21,30,093 డి) 29,47,240; 22,30,093

**10.** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని బిల్ అండ్ మెలిండా గేట్స్ ఫౌండేషన్ మహిళా ఆర్థిక సాధికారతకు మరింత ఊతమిచ్చే 17 కోట్ల డాలర్ల (రూ.11 వేల కోట్ల పైచిలుకు) పథకాన్ని ప్రకటించింది. ఈ నిధులను ఏ దేశాల్లో మహిళా సాధికారత సాధన కార్యక్రమాలకు వినియోగిస్తారు?

ఎ) భారత్, కెన్యా బి) టాంజానియా, ఉగాండా

సి) జింబాబ్వే, దక్షిణాఫ్రికా డి) ఎ, బి

**11.** 2018, మార్చి 13న కేంద్ర ప్రభుత్వం 'క్షయకు చరమగీతం' పేరిట ఏ నగరంలో సదస్సు నిర్వహించింది? (ప్రపంచ ఆరోగ్య సంస్థ, స్టాప్ టీబీ పార్టనర్‌షిప్‌లతో కలిసి కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ దీన్ని ఏర్పాటు చేసింది. ప్రధాని నరేంద్ర మోదీ ఈ సదస్సుకు హాజరై ప్రసంగించారు. 'క్షయరహిత భారత్ 2025' కార్యక్రమాన్ని మోదీ ఈ సందర్భంగా ఆవిష్కరించారు.)

ఎ) ముంబయి బి) దిల్లీ సి) కోల్‌కతా డి) చెన్నై

**12.** 2018 మార్చిలో మాస్కోలో జరిగిన 11వ తాల్ మెమోరియల్ ర్యాపిడ్ చెస్ టోర్నమెంట్‌లో విజేత ఎవరు?

ఎ) విశ్వనాథన్ ఆనంద్, ఇండియా బి) బోరిస్ గెల్ఫాండ్, ఇజ్రాయెల్

సి) షక్రియర్ మమెద్యరోవ్, అజర్ బైజాన్ డి) అలెగ్జాండర్ గ్రిష్, రష్యా

**13.** 2018 మార్చిలో ఏ రాష్ట్రంలోని గడ్చిరోలిలో నిర్వహించిన పుస్తక పఠన కార్యక్రమంలో దాదాపు 7,000 మంది పాల్గొని, అత్యధికులు పాల్గొన్న కార్యక్రమంగా గిన్నిస్ రికార్డు సృష్టించారు? (ఈ కార్యక్రమంలో 'గాంధీ విచార్ ఆనీ అహింసా' అనే పుస్తకంలోని ఓ భాగాన్ని ప్రజలు చదివారు. 2017లో టర్కీలోని అంకారాలో 5,754 మందితో నిర్వహించిన పుస్తక పఠన కార్యక్రమం ఇప్పటి వరకు గిన్నిస్ రికార్డుల్లో ఉంది. మావోయిస్టుల హింసకు పేరుగాంచిన గడ్చిరోలీకి ప్రపంచవ్యాప్తంగా సానుకూల గుర్తింపు తీసుకురావడానికే ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు అధికారులు వెల్లడించారు).

ఎ) మధ్యప్రదేశ్ బి) ఛత్తీస్‌గఢ్ సి) మహారాష్ట్ర డి) ఒడిశా

**14.** ఇటీవల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన 'పలకరింపు' కార్యక్రమం ఎవరి ఆరోగ్యానికి సంబంధించింది?

ఎ) చిన్నారులు బి) మహిళలు సి) వృద్ధులు డి) అందరూ

**15.** ఏ రాష్ట్రంలోని సుకుమా జిల్లాలో సీఆర్‌పీఎఫ్ సిబ్బంది ప్రయాణిస్తున్న వాహనాన్ని 2018, మార్చి 13న మావోయిస్టులు పేల్చివేసిన ఘటనలో 9 మంది జవాన్లు మరణించారు?

ఎ) ఒడిశా బి) పశ్చిమ్ బంగ సి) ఛత్తీస్‌గఢ్ డి) మధ్యప్రదేశ్

**జవాబులు**

1-డి; 2-ఎ; 3-బి; 4-సి; 5-బి; 6-డి; 7-సి; 8-డి; 9-డి; 10-డి; 11-బి; 12-ఎ; 13-సి; 14-ఎ; 15-సి.

## ఫోర్బ్స్ 2018 ప్రపంచ బిలియనీర్ల జాబితా

- 2018, మార్చి 6న ఫోర్బ్స్ పత్రిక ప్రపంచ బిలియనీర్ల జాబితాను విడుదల చేసింది.
- ప్రపంచ కుబేరుల జాబితాలో అగ్రస్థానాన్ని తొలిసారిగా అమెజాన్ వ్యవస్థాపకుడు, సీఈఓ జెఫ్ బెజోస్ దక్కించుకున్నాడు. ఈయన సంపద 112 బిలియన్ డాలర్లుగా ఉంది. 2017 సంపదతో పోలిస్తే, 39.2 బిలియన్ డాలర్ల మేర పెరగడంతో తాజా జాబితాలో బెజోస్ అగ్రస్థానానికి చేరుకున్నాడు.
- గత 24 సంవత్సరాల్లో 18 ఏళ్లపాటు అగ్రస్థానంలో ఉన్న మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్ తాజా జాబితాలో రెండో స్థానానికి పడిపోయారు. ఈయన సంపద 90 బిలియన్ డాలర్లని ఫోర్బ్స్ పేర్కొంది.
- ఈ ఏడాది జాబితాలోని మొత్తం 2,208 మంది కుబేరుల సంపద మొత్తం విలువ 9.1 లక్షల కోట్ల డాలర్లకు (సుమారు రూ. 591.5 లక్షల కోట్లకు) చేరింది. 2017 లో ఈ మొత్తం 7.7 లక్షల కోట్ల డాలర్లు.
- ప్రపంచ సంపన్నుల జాబితాలో మూడు, నాలుగు, అయిదు స్థానాల్లో వరుసగా వారెన్ బఫెట్ (84 బిలియన్ డాలర్లు), బెర్నార్డ్ అర్నాల్ట్ (72 బి.డా), మార్క్ జుకర్ బర్గ్ (71 బి.డా) నిలిచారు.
- 2018 ఫోర్బ్స్ ప్రపంచ సంపన్నుల జాబితాలో 119 మంది భారతీయులు చోటు సాధించారు. ఇందులో 18 మంది కొత్తవారు.
- రిలయన్స్ ఇండస్ట్రీస్ అధిపతి ముకేశ్ అంబానీ 40.1 బిలియన్ డాలర్ల (సుమారు రూ. 2.60 లక్షల కోట్లు) సంపదతో భారతీయ సంపన్నుల్లో అగ్రస్థానంలో, మొత్తం జాబితాలో 19వ స్థానంలో నిలిచారు. తర్వాతి స్థానాల్లో అజీమ్ ప్రేమ్‌జీ (58వ స్థానం), లక్ష్మీ మిత్తల్ (62), శివ్‌నాడార్ (98), దిలీప్ సంఘ్వి (115)వ స్థానంలో ఉన్నారు.
- ఫోర్బ్స్ జాబితాలో అత్యంత సంపన్న మహిళగా అలైస్ వాల్టన్ నిలిచారు. వాల్‌మార్ట్ వ్యవస్థాపకుడు శామ్ వాల్టన్ కుమార్తె అయిన ఈమె సంపద మొత్తం 46 బిలియన్ డాలర్లు.
- భారతీయ మహిళల్లో 8.8 బిలియన్ డాలర్ల సంపదతో సావిత్రి జిందాల్ అగ్రస్థానంలో నిలిచారు.
- ఇద్దరు తెలుగువారు జాబితాలో చోటు పొందారు. అరబిందో ఫార్మా సహ వ్యవస్థాపకుడు పీవీ రామ్ ప్రసాద్ రెడ్డి 2.5 బిలియన్ డాలర్లతో 965వ స్థానంలో, దివీస్ ఛైర్మన్ దివి మురళి 2.3 బి.డా.తో 1070వ స్థానంలో నిలిచారు.

## క్రికెటర్ల జీతాల పెంపు

- భారత క్రికెటర్ల జీతాలను పెంచుతూ 2018, మార్చి 7న బీసీసీఐ నిర్ణయం తీసుకుంది. గతేడాది వరకు 'ఎ', 'బి', 'సి' గ్రేడ్‌లు ఉండగా, ఈసారి కొత్తగా 'ఎ+' గ్రేడ్‌ను తీసుకువచ్చారు.
- విరాట్ కోహ్లి, శిఖర్ ధావన్, రోహిత్ శర్మ, భువనేశ్వర్ కుమార్, బుమ్రాలకు 'ఎ+' గ్రేడ్‌లో చోటు దక్కింది. వీరికి ఏడాదికి రూ. 7 కోట్లు చొప్పున వేతనం అందుతుంది.
- 'ఎ' గ్రేడ్‌లో ఎం.ఎస్.ధోని, అశ్విన్, జడేజా, రహానే, పుజారా, విజయ్, సాహా ఉన్నారు. వీరి వేతనం రూ. 5 కోట్లు.
- 'బి' గ్రేడ్‌లో రాహుల్, ఉమేష్, కుల్‌దీప్, చాహల్, హార్దిక్, ఇషాంత్, దినేష్ కార్తీక్ ఉన్నారు. వీరి వేతనం రూ. 3 కోట్లు.
- 'సి' గ్రేడ్‌లో కేదార్ జాదవ్, మనీష్ పాండే, అక్షర్ పటేల్, కరుణ్ నాయర్, సురేష్ రైనా, పార్థివ్ పటేల్, జయంత్ యాదవ్ ఉన్నారు. వీరికి రూ. కోటి చొప్పున వేతనం లభిస్తుంది.
- బీసీసీఐ మహిళా క్రికెటర్ల వేతనాలను కూడా పెంచింది. 'ఎ', 'బి', 'సి' గ్రేడ్‌లుగా విభజించి వరుసగా మూడు గ్రేడ్లకు రూ. 50 లక్షలు, రూ. 30 లక్షలు, రూ. 10 లక్షల చొప్పున వేతనాలను ప్రకటించింది.

## ఎన్డీటీవీ ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ ఉమా సుధీర్‌కి చమేలి దేవి జైన్ పురస్కారం

- ఎన్డీటీవీ ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ ఉమా సుధీర్ 2017 సంవత్సరానికి ప్రతిష్ఠాత్మక చమేలి దేవి జైన్ పురస్కారాన్ని గెలుచుకున్నారు.
- దక్షిణ భారతదేశంలో ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణల్లో రాజకీయాలు, పిల్లలు, మహిళలు, మానవ హక్కులు, వ్యవసాయం, గ్రామీణ సమస్యలు, మైనారిటీల సమస్యలు తదితర అంశాలపై ఈమె విస్తృతంగా వెలువరించిన కథనాలకు ఈ పురస్కారం లభించింది.

## ఐటీబీపీ తొలి మహిళా కంబాట్ అధికారిణిగా ప్రకృతి

- ఇండో – టిబెటన్ సరిహద్దు పోలీసు దళం (ఐటీబీపీ) తొలి మహిళా కంబాట్ అధికారిణిగా బిహార్‌లోని సమస్తిపూర్ జిల్లాకు చెందిన ప్రకృతి (25) ఎంపికయ్యారు.
- 2016లో యూపీఎస్సీ నిర్వహించిన కేంద్ర సాయుధ పోలీసు దళాల – సీఏపీఎఫ్ పరీక్షల్లో విజయం సాధించిన ప్రకృతి ఐటీబీపీని ఎంపిక చేసుకుంది. డెహ్రాడూన్‌లోని ఐటీబీపీ ఆఫీసర్స్ ట్రైనింగ్ అకాడమీలో శిక్షణ అనంతరం ప్రకృతి అసిస్టెంట్ కమాండెంట్ హోదాలో విధులు నిర్వర్తించనుంది.

## ఆర్కిటెక్ట్ బాలకృష్ణ విఠల్‌దాస్ దోషికి ప్రిట్జ్‌కర్ ఆర్కిటెక్చర్ పురస్కారం

- ప్రముఖ భవన రూపశిల్పి (ఆర్కిటెక్ట్) బాలకృష్ణ విఠల్‌దాస్ దోషి (90) ప్రతిష్ఠాత్మక ప్రిట్జ్‌కర్ ఆర్కిటెక్చర్ పురస్కారం – 2018కి ఎంపికయ్యారు. ఈ పురస్కారం గెలుచుకున్న తొలి భారతీయుడు ఈయనే కావడం విశేషం. ఆర్కిటెక్చర్ రంగంలో అత్యున్నత పురస్కారంగా భావించే దీన్ని మే లో కెనడాలో ప్రదానం చేయనున్నారు. 'పేదల భవన రూపశిల్పి'గా ఖ్యాతిగాంచిన బాలకృష్ణ దోషి ఐఐఎం బెంగళూరు సహా అనేక ప్రఖ్యాత కట్టడాలు రూపొందించారు. 1989లో బాలకృష్ణ రూపకల్పన చేసిన ఇండోర్‌లోని చౌకగృహాల సముదాయంలో ప్రస్తుతం 80 వేల మందికి పైగా ఆశ్రయం పొందుతున్నారు.

**రచయిత: సీహెచ్. కృష్ణప్రసాద్**

www.eenadupratibha.net
www.eenadupratibha.net